క్లుప్తంగా

రక్తదానం చేయండి.. ప్రాణదాతలుగా నిలవండి

సంగారెడ్డి: ఆపదలో ఉన్నవారికి రక్తదానం చేసి ప్రాణదాతలుగా నిలవాలని ఎస్పీ రూపేష్ అన్నారు. పోలీస్ ఫ్లాగ్‌డే, పోలీస్ అమరవీరుల సంస్మరణ వారోత్సవాల్లో భాగంగా విధి నిర్వ హణలో అసువులు బాసిన అమరుల త్యాగాలను స్మరిస్తూ సంగారెడ్డి జిల్లా పోలీ సుశాఖ ఆధ్వర్యంలో గురువారం పోలీస్ ఫరేడ్ గ్రౌండ్‌లో ఓపెన్ హౌస్ కార్యక్రమాన్ని నిర్వ హించారు. అదేవిధంగా కల్యాణ మండపంలో బ్లడ్ డొనేషన్ క్యాంప్ ఏర్పాటు చేశారు. ఈ సం దర్భంగా ఎస్పీ మాట్లాడుతూ పోలీస్‌శాఖ పని తీరు, వివిధ అంశాలపై విద్యార్థులకు అవగా హన కల్పించడం కోసమే ఓపెన్ హౌస్ కార్యక్ర మాన్ని నిర్వహిస్తున్నట్లు వివరించారు. రక్త దానం చేసినవారిలో సంగారెడ్డి టౌన్ ఇన్‌స్పె క్టర్ శ్రీధర్‌రెడ్డి, రూరల్ ఇన్‌స్పెక్టర్ సుధీర్ కుమార్, కొండాపూర్ ఇన్‌స్పెక్టర్ చంద్రయ్య, ఆర్‌ఐలు, రాజశేఖర్ రెడ్డి, రామరావు, హని మ్‌రెడ్డి, సిబ్బంది పాల్గొని రక్తదానం చేశారు. అనంతరం రక్తదానం చేసినవారికి రెడ్ క్రాస్ సంస్థ వారు సర్టిఫికెట్లను అందజేశారు. అదనపు ఎస్పీ అశోక్, సూపరింటిండెంట్ అనిల్ కుమార్, ఆంజనేయులు ఆర్ఎంఓ శ్రీలేఖ మెడికల్ అధికారులు జ్యోతి ఎఆర్ డీఎస్పీ జనార్ధన్, యస్పీ ఇన్‌స్పెక్టర్ శివలింగ, ఉమెన్ పియస్ ఇన్‌స్పెక్టర్ మహేష్ గౌడ్, ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ నాగరాజ్ యస్పీ ఎస్‌ఐ యాదవరెడ్డి, పోలీస్ సంఘం అధ్యక్షులు దుర్గా రెడ్డి, మోహన్, వాణి, పూలమ్మ, రెడ్ క్రాస్ సం స్థ ప్రతినిధి చందర్, స్రవంతి పాల్గొన్నారు.

బీఆర్‌ఎస్‌లో చేరిక

పటాన్‌చెరు టౌన్: పటాన్‌చెరు బీజేపీ సీనియర్ నాయకులు, మాజీ కార్పొరేటర్ శంకర్‌యాదవ్ ఎమ్మెల్యే మహిపాల్‌రెడ్డి ఆధ్వర్యంలో ప్రగతిభ వన్‌లో రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి హరీశ్ రావు సమక్షంలో గురువారం బీఆర్‌ఎస్‌లో చేరారు. ఈ సందర్భంగా మంత్రి హరీశ్‌రావు మాట్లాడుతూ ప్రతిపక్ష పార్టీలు ఎన్ని జిమ్మి క్కులు, కుట్రలు చేసినా రాబోయే ఎన్నికల్లో బీఆర్‌ఎస్ విజయం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. అనంతరం ఎమ్మెల్యే మహిపాల్‌రెడ్డి మాట్లాడుతూ పటాన్‌చెరు నియోజకవర్గంలో చేపడుతున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలకు ఆకర్షితులై వివిధ పార్టీల నుంచి నాయకులు, కార్యకర్తలు బీఆర్‌ఎస్‌లో చేరుతున్నారని తెలి పారు. హోంశాఖ మంత్రి మహమూద్ అలీ, శాసనమండలి మాజీ చైర్మన్ భూపాల్‌రెడ్డి, సీనియర్ నాయకులు జైపాల్‌రెడ్డి, ఆదర్శ్‌రెడ్డి, నగేష్‌యాదవ్, పాల్గొన్నారు.

వీధిలైట్లను ఏర్పాటు చేయండి

జిన్నారం(పటాన్‌చెరు): బొల్లారం మున్సిపల్ పరిధిలోని గాంధీనగర్‌లో వీధిలైట్లు లేకపోవ టంతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని మున్సిపల్ బీజేపీ అధ్యక్షుడు ఆనంద్‌కృష్ణారెడ్డి అన్నారు. బొల్లారం మున్సిపల్ పరిధిలోని గాంధీనగర్ కాలనీలో పర్యటించారు. ఈ సం దర్భంగా ఆయన మాట్లాడుతూ రాత్రి సమయంలో దేవాలయాల పరిసరాల్లో అసాం ఘిక కార్యకలాపాలు జరుగుతున్నాయన్నారు. కాలనీలో తగిన వీధిలైట్లు లేకపోవటమే ఇందుకు కారణమని తెలిపారు. అధికారులు స్పందించి వీధిలైట్లను ఏర్పాటు చేయా లని డిమాండ్ చేశారు.

మాజీ ఎంపీ వాహనం తనిఖీ

నారాయణఖేడ్: ఎన్నికల కోడ్ అమలులో ఉన్నందునా జహీరాబాద్ మాజీ ఎంపీ సురేశ్ షెట్కార్ వాహనాన్ని పోలీసులు, అధికారులు గురువారం తనిఖీ చేశారు. పెద్దశంకరంపేట నుంచి నిజాంపేట్ మీదుగా నారాయణఖేడ్ వస్తున్న ఆయన వాహనాన్ని నిజాంపేట్ చెక్ పోస్టు వద్ద ఆపి అధికారులు తనిఖీ చేశారు. వాహనంలో నగదు, ఎలాంటి వస్తువులు లభించలేదని పోలీసులు తెలిపారు.

కేతకి ఆలయంలో సివిల్ కోర్టు జడ్జి పూజలు



ఆలయంలో సివిల్‌కోర్టు జడ్జి అర్జున్, ఆయన కుటుంబ సభ్యులు

ఝరాసంగం(జహీరాబాద్): దక్షిణకాశిగా ప్రసి ద్ధి చెందిన కేతకి సంగమేశ్వర ఆలయాన్ని పెద్ద పల్లి జిల్లా సివిల్ కోర్టు జడ్జి అర్జున్ తమ కుటుంబ సభ్యులతో కలిసి గురువారం దర్శిం చుకున్నారు. ఈ సందర్భంగా ఆలయ అధి కారులు, అర్చకులు పూర్ణకుంభంతో ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం ప్రత్యేక పూజ లను నిర్వహించారు.

భక్తులకు పండ్లు పంపిణీ

నారాయణఖేడ్: ఖేడ్ నియోజకవర్గంలోని వివిధ గ్రామాలు, తండాలకు చెందిన భక్తులు మహారాష్ట్రలోని తుల్జాపూర్‌కు భవానీమాత దర్శనం కోసం మహాపాదయాత్రగా గురు వారం బయలు దేరారు. తెలంగాణ సరిహద్దు సమీపంలో కర్ణాటకలోని ఔరాద్ వద్ద వారిని కలిసిన ఖేడ్ అసెంబ్లీ నియోజకవర్గ బహుజన్ ముక్తిమోర్చా అభ్యర్థి ప్రకాష్‌రాథోడ్ వారికి పం డ్లను పంపిణీ చేశారు. ఆయన వెంట నాయకులు సురేష్‌నాయక్, వినోద్‌రాథోడ్, రవినాయక్, సంజీవ్, దేవదాస్ ఉన్నారు.

ప్రగతికి ప్రతిరూపాలు పల్లెలు

- గ్రామ గ్రామాన అభివృద్ధి పనులు
- ఎమ్మెల్యే మహిపాల్‌రెడ్డి



ప్రచార రథాలను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే మహిపాల్‌రెడ్డి

పటాన్‌చెరు: పటాన్‌చెరు గడ్డ.. బీఆర్‌ఎస్ అడ్డ అని ఎమ్మెల్యే మహిపాల్‌రెడ్డి అన్నారు. పటాన్‌చెరు మం డలం రుద్రారం గ్రామ పరిధిలోని సిద్ధివినాయక దేవాలయంలో గురువారం ప్రత్యేక పూజలు నిర్వ హించారు. అనంతరం అసెంబ్లీ ఎన్నికల ప్రచార రథాలను జెండా ఊపి ప్రారంభించారు. ఈ సంద ర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ సీఎం కేసీఆర్ నాయకత్వంలో 60 ఏళ్లలో సాధించని ప్రగతిని 10 ఏళ్లలో చేసి చూపించినట్లు తెలిపారు. నియోజకవ ర్గంలోని ప్రతి పల్లెను ప్రగతికి ప్రతిరూపంగా తీర్చి దిద్దినట్లు వివరించారు. కార్యక్రమంలో నియోజ కవర్గ ప్రజాప్రతినిధులు, బీఆర్‌ఎస్ సీనియర్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఏకగ్రీవంగా మద్దతు

పటాన్‌చెరు బీఆర్‌ఎస్ నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి మహిపాల్‌రెడ్డికి మద్దతుగా నియోజకవర్గ పరిధిలోని భవసార్ క్షత్రియ సమాజం నియోజక వర్గ కమిటీ ఏకగ్రీవంగా ఎమ్మెల్యేకు మద్దతు తెలి పారు. ఈ మేరకు పటాన్‌చెరు జీఎంఆర్ ఫంక్షన్ హాలులో భవసార్ క్షత్రియ రంగరాజ్ సమాజం నియోజకవర్గ కమిటీ ఆధ్వర్యంలో ఎమ్మెల్యేను కలిసి రాబోయే అసెంబ్లీ ఎన్నిల్లో ఏకగ్రీవ మద్ద తును ప్రకటించారు. సమాజ్ అధ్యక్షులు విశ్వనా థరావు, ప్రధాన కార్యదర్శి దీపక్ సూర్యన్, అశోక్ కుమార్, మాణిక్ రావు, రామకృష్ణ, రాజేష్ పద్మాకర్ విజయలక్ష్మి, సాయికుమార్ పాల్గొన్నారు.

బెల్ట్‌షాపులు నిర్వహిస్తే చర్యలు



నారాయణఖేడ్: పట్టుబడిన మద్యం బాటిళ్లు

పటాన్‌చెరు టౌన్: బెల్ట్‌షాపులు నిర్వహిస్తే చర్యలు తీసుకుంటామని అమీన్‌పూర్ సీఐ శ్రీనివాసులురెడ్డి అన్నారు. విశ్వసనీయ సమాచారం మేరకు అమీన్ పూర్ గ్రామంలో ఎండీ అఫ్రోద్ కిరాణాషాప్‌లో మద్యం విక్రయిస్తున్నాడని తెలుసుకున్న పోలీసులు గురువారం దాడులు నిర్వహించారు. ఈ దాడుల్లో రూ.6 వేలు విలువచేసే మద్యం బాటిళ్లను స్వా ధీనం చేసుకున్నారు. అదేవిధంగా పటేల్‌గూడ గ్రామంలో శ్రీశైలం స్క్రాప్ దుకాణంలో మద్యం విక్రయిస్తున్నాడని సమాచారం రావడంతో దాడులు నిర్వహించి రూ.4 వేలు విలువ చేసే మద్యం బాటిళ్లను స్వాధీనం చేసుకొని ఇరువురుపై కేసు నమోదు చేసినట్లు పోలీసులు తెలిపారు.

నారాయణఖేడ్‌లో..

నారాయణఖేడ్, మండల పరిధిలోని నిజాంపేట్ శివార్లలోని బెల్ట్‌షాపులపై సీఐ మహేష్‌కుమార్ ఆధ్వర్యంలో గురువారం దాడులు నిర్వహించారు. దాడుల్లో 8.40లీటర్ల మద్యం స్వాధీనం చేసుకు న్నట్లు చెప్పారు. ఎన్నికల సందర్భంగా ఎవరైనా అక్రమంగా మద్యం కలిగిఉన్నా, విక్రయాలు చేప ట్టినా కఠిన చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు.

పటాన్‌చెరు టౌన్‌లో..

పటాన్‌చెరు మండల పరిధిలోని ఇస్నాపూర్, చిట్కుల్ గ్రామాల్లో అక్రమంగా నిర్వహిస్తున్న బెల్ట్ షాపులపై గురువారం పోలీసులు దాడులు నిర్వహించారు. దాడుల్లో 45 లీటర్ల మద్యాన్ని స్వా ధీనం చేసుకున్నట్లు సీఐ మహేష్‌గౌడ్, ఎస్‌ఐ సాయిలు తెలిపారు. ఈ మేరకు నిర్వాహకులపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

కాంగ్రెస్‌లో చేరిక



జగ్గారెడ్డి సమక్షంలో కాంగ్రెస్‌లో చేరుతున్న మాజీ మున్సిపల్ చైర్‌పర్సన్ దంపతులు

సదాశివపేట(సంగారెడ్డి): సదాశివపేట మాజీ మున్సిపల్ చైర్‌పర్సన్ పట్నం విజ యలక్ష్మిసుభాష్ దంపతులు గురువారం సంగారెడ్డి ఎమ్మెల్యే తూర్పు జయప్రకా ష్‌రెడ్డి సమక్షంలో కాంగ్రెస్‌లో చేరారు. కార్యక్రమంలో ఆ పార్టీ పట్టణ అధ్యక్షుడు మునిపల్లి సత్యనారాయణ, నాయకుల రాంరెడ్డి, సునంద్‌రావు, అనిస్, నర్సింగ్ రావు, సలీమ్, షబ్బీ పాల్గొన్నారు.

నేడు బొడ్సట్‌పల్లిలో ఎన్నికల ప్రచారం

మునిపల్లి(అందోల్): అందోల్ ఎమ్మెల్యే చం టి క్రాంతికిరణ్‌కు మద్దతుగా బొడ్పట్‌పల్లి గ్రామంలో ఇంటింటి ప్రచారం నిర్వహిస్తా మని, ఆ తర్వాత ఎమ్మెల్యే చంటి క్రాంతికి రణ్ ఆధ్వర్యంలో నిర్వహించే అలాయ్ బలా య్ కార్యక్రమానికి హాజరవుతామని ఎం పీపీ శైలజ, జెడ్పీటీసీ మీనాక్షి గురువారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ప్రచారంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు అధికసం ఖ్యలో పాల్గొనాలని కోరారు.

పరిసరాల శుభ్రత అందరి బాధ్యత

జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి హనుమంతరావు



మాట్లాడుతున్న హనుమంతరావు

సంగారెడ్డి టౌన్: పరిసరాల శుభ్రత అందరి బాధ్యత అని జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్య దర్శి హనుమంతరావు అన్నారు. సంగారెడ్డిలోని శిశుగృహాన్ని గురువారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన పరిసరాల శుభ్రత, చిన్నారుల స్థితిగతులు, వాతావరణ పరిస్థి తులను సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. సమ యానికి ఆహారం అందించాలని, దోమతెరలు వాడాలని చలికాలంతో పిల్లలు అనారోగ్య బారిన పడకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. శిశుగృహ సిబ్బంది పాల్గొన్నారు.

బీఆర్‌ఎస్‌తోనే అన్నివర్గాలకు న్యాయం

మున్సిపల్ వైస్‌చైర్మన్ రాములుగౌడ్



మాట్లాడుతున్న మున్సిపల్ బీఆర్‌ఎస్ అధ్యక్షుడు దేవేందర్‌యాదవ్

రామచంద్రాపురం(పటాన్‌చెరు): బీఆర్‌ఎస్‌తోనే అన్నివర్గాలకు సమన్యాయం దక్కుతుందని మున్సిపల్ వైస్‌చైర్మన్ రాములుగౌడ్ అన్నారు. తెల్లాపూర్ మున్సిపాలిటీ పరిధిలోని వెలిమెలలో మున్సిపల్ బీఆర్‌ఎస్ అధ్యక్షుడు దేవేందర్‌యాదవ్ అధ్యక్షతన గురువారం ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా రాములుగౌడ్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత పదేళ్ల కాలంలో జరిగిన అభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లి వివరించాలని సూచించారు. దేశంలో ఎక్కడాలేని విధంగా తెలంగాణ రాష్ట్రాన్ని ముఖ్యమంత్రి కేసీఆర్ ఎంతో అభివృద్ధి చేశారని వివరించారు. రాబోయే అసెంబ్లీ ఎన్నికల్లో ఎమ్మెల్యే మహిపాల్‌రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో కౌన్సిలర్ రవీంద ర్‌రెడ్డి, తెల్లాపూర్ మాజీ సర్పంచ్ మల్లెపల్లి సోమిరెడ్డి, సీనియర్ నాయకులు నాగిరెడ్డి, అల్లావు ద్దీన్, యాదగిరి, సత్యనారాయణ పాల్గొన్నారు.

29న బీఆర్‌ఎస్ కార్మిక విభాగం సమావేశం

పటాన్‌చెరు టౌన్: రాబోయే అసెంబ్లీ ఎన్నికల్లో బీఆ ర్‌ఎస్ విజయం కోసం ప్రతి కార్మికుడు భాగస్వామి అయ్యేలా ఈ నెల 29న పటాన్‌చెరు పట్టణంలోని జీఎంఆర్ కన్వెన్షన్ సెంటర్‌లో నియోజకవర్గస్థాయి కార్మికుల సమావేశం నిర్వహించనున్నట్లు బీఆర్ టీయూ రాష్ట్ర కార్యదర్శి యాదగిరి యాదవ్ గురు వారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. నియోజకవర్గ పరిధిలోని కార్మికుల ఆరోగ్య భద్రత కోసం రూ.300కోట్లతో నిర్మిస్తున్న సూపర్ స్పెషాలిటీ ఆస్పత్రి నిర్మాణ పనులు శరవేగంగా కొనసాగుతు న్నాయని తెలిపారు. రాబోయే అసెంబ్లీ ఎన్నికల్లో ఎమ్మెల్యే మహిపాల్‌రెడ్డిని మరోసారి గెలిపించేం దుకు ప్రతిఒక్కరూ సైనికులుగా పని చేయాలని కోరారు. ఈ నెల 29న నిర్వహించనున్న కార్మికుల సమావేశానికి అధికసంఖ్యలో హాజరుకావాలని విజ్ఞప్తి చేశారు.

చెరువులో పడి వ్యక్తి మృతి

జిన్నారం(పటాన్‌చెరు): మండల పరిధిలోని అల్లీనగర్ గ్రామం చెరువులో రెండు రోజుల క్రితం ఓ వ్యక్తి పడిపోయిన విషయం తెలిసిందే. గురువారం చెరువులో పడిన వ్యక్తి మృతదేహం బయటకు తేలియాడుతూ కనిపించింది. దీంతో పోలీసులు మృతదేహాన్ని బయటకు తీయిం చారు. మృతుడు ఆంధ్రప్రదేశ్‌లోని మాచవరా నికి చెందిన వెంగళ్‌రావు(35) అనే వ్యక్తిగా పోలీసులు గుర్తించారు. వెంగళ్‌రావు అల్లీనగ ర్‌లో తాపీ మేస్త్రీగా విధులు నిర్వహిస్తున్నాడు. ఇతడికి ఇద్దరు పిల్లలు ఉన్నారు. మృతుడి భార్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ తెలిపారు.

కూలి మృతి

పటాన్‌చెరు టౌన్: లారీలో ఇసుకను అన్‌లోడ్ చేస్తూ కూలి మృతి చెందాడు. ఈ సంఘటన అమీన్‌పూర్ పోలీస్‌స్టేషన్ పరిధిలో గురువారం చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం...హైదరాబాద్‌లోని సరూర్‌నగర్‌కు చెందిన ధరావత్ చందు(43) మరో ఇద్దరు రమేష్, హరిలాల్‌తో కలిసి లారీలో ఇసుకను అన్‌లోడ్ చేసేందుకు గురువారం అమీన్‌పూ ర్‌కు వచ్చి లారీలోని ఇసుకను అన్‌లోడ్ చేశారు. ఈ క్రమంలో ధరావత్ చందుకు చెమటలు వచ్చి కిందపడ్డాడు. దీంతో గమనించిన తోటి కూలీలు వెంటనే బీరంగూడలోనే ప్రవేట్ ఆస్పత్రికి తరలించగా అప్పటికే మృతి చెంది నట్లు వైద్యులు ధ్రువీకరించారు. సమాచారం తెలుసుకున్న పోలీసులు మృతదేహాన్ని పోస్టు మార్టం నమిత్తం పటాన్‌చెరు ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. గుండెపోటు వచ్చి మృతి చెంది ఉండవచ్చని పోలీసులు భావిస్తున్నారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

చీడపీడల నివారణపై అవగాహన



డీలర్లకు శిక్షణ ఇస్తున్న శాస్త్రవేత్త, అధికారులు

న్యాల్‌కల్(జహీరాబాద్): మండల పరిధిలోని న్యామతాబాద్ గ్రామంలో క్షేత్రస్థాయిలో అల్లం, కం ది, చెరకు, పత్తి మిరప తదితర పంటలను డీలర్లు, అధికారులు గురువారం పరిశీలించారు. ఈ సంద ర్భంగా ఎరువులు, పురుగు మందుల విక్రయ డీల ర్లకు దేశీ(డీఏఈఎస్ఐ) డిప్లమా ఇన్ అగ్రికల్చర్ ఎక్స్‌టెన్షన్ సర్వీసెస్ ఫర్ ఇన్‌పుట్ డీలర్స్‌కు పం టల సాగు విధానం, చీడపీడల నివారణ అంశాలపై అవగాహన కల్పించారు. అనంతరం శాస్త్రవేత్త విజయలక్ష్మి మాట్లాడుతూ పంటలు సాగు చేసిన ప్పటి నుంచి చేతికి అందేవరకు ఆయా పంటలకు చీడపీడలు సోకే అవకాశం ఉంటుందన్నారు. దీంతో వాటి నివారణకు దశలవారిగా ఏయే మందులు పిచికారీ చేయాలనే అంశాలను వివరించారు. ప్రభుత్వం సూచించిన పురుగు మందులనే వాడాలని రైతులకు సూచించారు. కార్యక్రమంలో జహీరాబాద్ వ్యవసాయ సహాయ సంచాలకులు భిక్షపతి, ఎఫ్‌టీసీఏడీఏ రామకృష్ణ, ఎఫ్‌టీసీఏఓ శ్రీనివాస్‌గౌడ్, ఏఈఓలు సాయిలు, షరీఫ్, ఆత్మ ఏటీఎం సాయికిరణ్, ఆత్మడైరెక్టర్ శ్రీకాంత్‌రెడ్డి, డీలర్లు తదితరులు పాల్గొన్నారు.

సీఎంను కలిసిన నగేష్



సీఎం కేసీఆర్‌కు పుష్పగుచ్ఛం అందజేస్తున్న నగేష్

రామచంద్రాపురం(పటాన్‌చెరు): సంగారెడ్డి జిల్లా కురుమ సంఘం అధ్యక్షుడు బూరుగడ్డ నగేష్ గురు వారం ప్రగతిభవన్‌లో సీఎం కేసీఆర్ ను మర్యా దపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా నగేష్ మాట్లాడుతూ మూడోసారి రాష్ట్రంలో బీఆర్‌ఎస్ అధికారంలోకి వస్తుందని ధీమా వ్యక్తం చేశారు. ముఖ్యమంత్రి కేసీఆర్ ఆధ్వర్యంలో రాష్ట్రం అన్ని రంగాల్లో అభివృద్ధిలో ముందుకు దూసుకువెళ్తుం దని తెలిపారు. ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి, సం క్షేమ పథకాలే రాబోయే ఎన్నికల్లో బీఆర్‌ఎస్ అభ్య ర్థులను భారీ మెజార్టీతో ప్రజలు గెలిపిస్తాయని తెలిపారు.

క్రాంతికిరణ్ గెలుపునకు కృషి చేయండి

బీఆర్‌ఎస్‌వీ రాష్ట్ర కార్యదర్శి నాజీంపటేల్



మాట్లాడుతున్న నాజీంపటేల్

రాయికోడ్(అందోల్): ఎమ్మెల్యే క్రాంతికిరణ్ గెలు పునకు ప్రతిఒక్కరూ కృషి చేయాలని – బీఆర్‌ఎస్‌వీ రాష్ట్ర కార్యదర్శి నాజీంపటేల్ పిలుపునిచ్చారు. మం డలంలోని మహబత్‌పూర్ గ్రామంలో బీఆర్‌ఎస్ కార్యకర్తల సమావేశాన్ని గురువారం నిర్వహిం చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు, అభివృ ద్ధిని ప్రజలకు వివరించాలని సూచించారు. సమా వేశంలో నాయకులు, కార్యకర్తలు అజిమొద్దిన్, ప్రభు మొయిజొద్దిన్, అశోక్, శివ, రవి, రాజు, ప్రభు, విజయేందర్, జైపాల్, పాండు, అశోక్, శ్రీను, యాదుగౌండ తదితరులు పాల్గొన్నారు.

వరిధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం



కొనుగోలు కేంద్రం ప్రారంభిస్తున్న విజయకుమార్

జోగిపేట (అందోల్): జోగిపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ ఆవరణలో పీఏసీయస్ ఆధ్వర్యం లో ఏర్పాటుచేసిన వరి కొనుగోలు కేంద్రాన్ని గురు వారం జిల్లా కోఆపరేటివ్ సహకార సంఘం అధికారి విజయకుమార్, మార్కెట్ కమిటీ కార్యదర్శి సునీల్ కుమార్ ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వం మద్దతు ధర ఏ గ్రేడ్ రకానికి రూ.2203, సాధారణ రకానికి రూ.2183 ధర చెల్లిస్తుందని తెలిపారు. రైతులు వరి కొనుగోలు కేంద్రాన్ని సద్వినియోగం చేసుకో వాలని సూచించారు. కార్యక్రమంలో అందోల్ పీఏ సీఎస్ సీఈవో కదాల నరసింహులు, మార్కెట్ కమిటీ సూపర్‌వైజర్ పండరి, సిబ్బంది మురళి, భరత్ పాల్గొన్నారు.

రైతుబంధును అడ్డుకునేందుకు కుట్రలు

- కాంగ్రెస్‌ను నమ్మేస్థితిలో ప్రజలు లేరు
- బీఆర్‌ఎస్ జిల్లా నాయకుడు బుచ్చిరెడ్డి



సమావేశంలో మాట్లాడుతున్న బీఆర్‌ఎస్ జిల్లా నాయకులు



రేవంత్‌రెడ్డి దిష్టిబొమ్మ దహనం చేస్తున్న బీఆర్‌ఎస్ నాయకులు

కంది(సంగారెడ్డి): రైతుబంధును అడ్డుకునేందుకు కాంగ్రెస్ కుట్రలు చేస్తోందని బీఆర్‌ఎస్ జిల్లా నాయ కులు బుచ్చిరెడ్డి, నరహరిరెడ్డి, కొండల్‌రెడ్డి, మధు సూదన్‌రెడ్డి ఆరోపించారు. కంది మండల కేంద్రం లో గురువారం ఆ పార్టీ కార్యాలయంలో విలేకర్ల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సీఎం కేసీఆర్ అమలుచేస్తున్న రైతుబంధు పథకంపై రైతుల నుంచి వస్తున్న ఆదర ణను చూసి జీర్ణించుకోలేక కాంగ్రెస్ నాయకులు ఎన్నికల కమిషన్‌కు ఫిర్యాదు చేయడం విచారకర మన్నారు. అన్నివర్గాల ప్రజల సంక్షేమం కోసం కృ షి చేస్తున్న బీఆర్‌ఎస్‌పై ఆరోపణలు చేయడం తగద న్నారు. కాంగ్రెస్ పార్టీని ప్రజలు నమ్మే పరిస్థితి లేద న్నారు. గతంలో రైతులను పట్టించుకోని కాంగ్రెస్ ఇప్పుడు రైతుల గురించి మాట్లాడటం విడ్డూరంగా ఉందని ఎద్దేవా చేశారు. ఇప్పటికైనా కాంగ్రెస్ నాయకులు ఆరోపణలు మానుకోవాలని హితవు పలికారు. ఎవరెన్ని అడ్డంకులు సృష్టించినా వచ్చే ఎన్నికల్లో భారీ మెజారిటీతో సీఎం కేసీఆర్ మూడోసారి ముఖ్యమంత్రి కావడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. సమావేశంలో బీఆర్‌ఎస్ నాయకులు చిల్వేరి ప్రభాకర్, ప్రభాకర్‌రెడ్డి, కృ ష్ణగౌడ్, రమేష్, ఖాజాఖాన్, మోహన్‌రెడ్డి తది తరులు పాల్గొన్నారు.

దిష్టిబొమ్మ దహనం

జోగిపేట(అందోల్): రైతులంతా బీఆర్‌ఎస్ వైపు ఉన్నారనే అక్కసుతో టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డి రైతుబంధు పథకాన్ని ఆపాలనే ప్రయత్నం చేస్తున్నారని అందోల్ ఎమ్మెల్యే చంటి క్రాంతికిరణ్ ఆరోపించారు. జోగిపేట పట్టణంలోని హనుమాన్ చౌరస్తాలో రేవంత్‌రెడ్డి దిష్టిబొమ్మను గురువారం దహనం చేశారు. అనంతరం ఎమ్మెల్యే చంటిక్రాంతి కిరణ్ మాట్లాడుతూ సీఎం కేసీఆర్ పంట పెట్టుబడి కోసం ఇస్తున్న రైతుబంధు పథకాన్ని ఆపాలని కాం గ్రెస్ తీవ్ర ప్రయత్నాలు చేస్తోందని మండిపడ్డారు. రాబోయే ఎన్నికల్లో బీఆర్‌ఎస్ గెలుపొందడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. కార్యక్రమంలో ట్రేడ్ ప్రమోషన్ కార్పొరేషన్ చైర్మన్ మఠం భిక్షపతి, మాజీ ఎమ్మెల్సీ, అందోల్ బీఆర్‌ఎస్ ఎన్నికల ఇన్ చార్జ్ ఫారూఖ్‌హుస్సేన్, బీఆర్‌ఎస్ సీనియర్ నేతలు, కార్యకర్తలు, రైతులు అధికసంఖ్యలో పాల్గొన్నారు.

సంక్షిప్త వార్తలు

◆ 29న దళితుల ఆశీర్వాదసభ



మునిపల్లి(అందోల్): ఈ నెల 29న జోగిపేటలో నిర్వహించనున్న దళితుల ఆశీర్వాదసభను విజయ వంతం చేయాలని బీఆర్‌ఎస్ యూత్ మండల అధ్య క్షులు ఆనంద్ పిలుపునిచ్చారు. మండల కేంద్రంలో గురువారం ఆ పార్టీ ముఖ్యనాయకుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ ఎమ్మెల్యే చంటి క్రాంతికిరణ్‌ను గెలిపించుకు నేందుకు ప్రతిఒక్కరూ కృషి చేయాలని పిలుపు నిచ్చారు. సమావేశంలో నాయకులు మొగులయ్య, మల్లేశం, భాస్కర్, అంజి తదితరులు పాల్గొన్నారు.

◆ మహిపాల్‌రెడ్డి గెలవాలని పాదయాత్ర

జిన్నారం(పటాన్‌చెరు): మూడోసారి ఎమ్మెల్యేగా మహిపాల్‌రెడ్డి గెలవాలని ఆకాంక్షిస్తూ జిన్నారం మండలంలోని వావిలాల గ్రామం నుంచి గురు వారం బీఆర్‌ఎస్ నాయకులు ఏడుపాయల దుర్గా మాత దేవాలయం వరకు పాదయాత్ర చేపట్టారు. కార్యక్రమంలో ఉపసర్పంచ్ నవనీత్‌రెడ్డి, బీఆర్‌ఎస్ మండల ప్రధాన కార్యదర్శి సురేందర్‌రెడ్డి, నాయ కులు రవీందర్, కృష్ణ, రాము, తుమ్మ కృష్ణ తదిత రులు పాల్గొన్నారు.

◆ గడ్డపోతారం ఈఓగా వెంకట్

జిన్నారం(పటాన్‌చెరు): మండల పరిధిలోని గడ్డపో తారం గ్రామ పంచాయతీ కార్యదర్శిగా వెంకట్ గురువారం బాధ్యతలు చేపట్టారు. పటాన్‌చెరులో విధులు నిర్వహించిన వెంకట్ బదిలీపై గడ్డపో తారం గ్రామ పంచాయతీకి వచ్చారు. ఈ సందర్భం గా బాధ్యతలు చేపట్టిన వెంకట్‌ను గ్రామ పం చాయతీ సిబ్బంది ఘనంగా సన్మానించారు.

నిందితుడికి ఐదేళ్ల జైలు శిక్ష

కొండాపూర్(సంగారెడ్డి): తండ్రిపై దాడి చేసిన కేసులో కుమారుడు మల్లేశానికి అదనపు సెషన్ కోర్టు న్యాయమూర్తి రాధాకృష్ణ చవాన్ ఐదేళ్ల జైలుశి క్షతో పాటు రూ.1000 జరిమానా విధించినట్లు కొం డాపూర్ ఎస్‌ఐ వినయ్‌కుమార్ తెలిపారు. వివరా ల్లోకి వెళ్తే.. కొండాపూర్ మండల పరిధిలోని తొగర్ పల్లికి చెందిన చాకలి మల్లేశం మద్యానికి బానిసై తరచూ తండ్రితో గొడవపడేవాడు. ఈ క్రమంలో 2018 డిసెంబర్ 29న సాయంత్రం మల్లేశం తాగిన మైకంలో తండ్రి లక్ష్మయ్యను కల్లుసీసాతో ఎడమ వైపు డొక్కలో పొడిచాడు. ఈ సంఘటనపై లక్ష్మయ్య మరో కుమారుడు వెంకటేశం ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు. నేరం రుజువు కావడంతో న్యాయమూ ర్తి రామకృష్ణ చవాన్ నిందితుడికి ఐదేళ్ల జైలు శిక్షతో పాటు రూ.1000 జరిమానా విధిస్తూ తీర్పు వెలువ రించినట్లు ఎస్‌ఐ తెలిపారు.

◆ సునీతారెడ్డికి సన్మానం



జిన్నారం(పటాన్‌చెరు): నర్సాపూర్ బీఆర్‌ఎస్ ఎమ్మెల్యే టికెట్‌ను సునితారెడ్డికి కేటాయించటంతో ఆ పార్టీ మండల నాయకులు గురువారం సునితా రెడ్డిని ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో నాయకులు శ్రీనివాస్‌రెడ్డి, రమేశ్, భోజిరెడ్డి, రఘు, నర్సింహారెడ్డి, బాల్‌రాజ్ పాల్గొన్నారు.